ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురు వారం,  మార్చి  14, 2013

పంతొమ్మిదవ సమావేశము, సంపుటము I, నంబరు. 1

నందననామ  సం.  ఫాల్గుణ శు. 3

**THURSDAY, THE 14TH  MARCH, 2013**

**NINETEENTH SESSION, VOLUME I, NO.1**

**23rd PHALGUN, 1934 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి. వెంకటక్రిష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ హెచ్.ఎ. షఫీ<br>శ్రీ ఎమ్. విజయరాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్‌కుమార్ |

| | | |
|---|---|---|
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామనరసింహం |
| | | శ్రీమతి టి. సత్యవేదకుమారి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## గురు వారం, మార్చి 14, 2013

## అధికార నివేదిక

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
    1. వాయిదా తీర్మానాల తిరస్కరణ
    2. ప్రకటనలు
    3. సభాసమక్షంలో ఉంచబడిన పత్రాలు.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2013, మార్చి 14వ తేది, గురు వారం**

**పంతొమ్మిదవ సమావేశపు రెండవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు 'వందేమాతరం' గీతాలాపనతో ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

(ప్రజలపై భారాలు మోపుతున్న విద్యుత్తు ఛార్జీలను, సర్–ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలంటూ పీడిఎఫ్ సభ్యులు సర్వశ్రీ ఎం.వి.ఎస్ శర్మ, డా. కె. నాగేశ్వర్, సిపిఐ సభ్యులు పి.జె. చంద్రశేఖర రావు, టిడిపి సభ్యులు అరికెల నర్సారెడ్డి తదితరులు నినాదాలు చేయసాగారు)

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లీ ) : అధ్యక్షా, ఇటీవల దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటనలో 17 మంది చనిపోవడం జరిగింది. బాంబు ప్రేలుళ్లకు గురైన వారిలో చాలామంది ఆసుపత్రులలో ఇంకా వైద్యం చేయించుకుంటున్నారు. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. ఈ సంఘటన నుంచి ఇంకా ఎవరూ తేరుకోలేకపోతున్నారు. ఇది చాలా అమానుష చర్య అని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఖండించడం జరిగింది. చనిపోయిన వాళ్ల ఆత్మశాంతికి మన పెద్దల సభ ఒక నిముషం మౌనం పాటించాలని కోరుతున్నాను. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని సూచన చేస్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా..

MR. CHAIRMAN : No discussion on this subject. Smt.Raja Kumari, please take your seat. Now, I am not allowed anybody.

"ఈ సంఘటనను సభ ఏకగ్రీవంగా ఖండిస్తున్నది. సభ్యులందరూ సంతాపం తెలియజేయడానికి అంగీకరించాలని మనవి చేస్తున్నాను. All Adjournment Motions are dis-allowed.

***(సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, జల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, ఎం.వి.ఎస్. శర్మ, నారదాసు లక్ష్మణరావు గార్లు తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ, తమ స్థానాలలో లేచి నిలుచున్నారు)***

1. **<u>ADJOURNMENT MOTIONS</u>**

I. Sri Dadi Veerabhadra Rao Garu and others regarding need to discuss about the roll back the increased power charges and fuel surcharges and to withdraw the proposed further increase of power tariff and fuel charges, is disallowed.

II. Sri Jalli Wilson Garu and others, regarding need to discuss about the acute shortage of power, surcharges on consumers, closure of industries, problems of farmers, is disallowed.

III. Sri Cherupally Seetha Ramulu Garu, regarding need to discuss about the withdrawal of hike in power tariff, fuel charges and to lift the power cuts, is disallowed.

IV. Sri Syed Altaf Hyder Razvi Garu and others, regarding need to discuss about the steep power cuts on consumers and proposed hikeon power tariffs in the state, is disallowed.

V. Sri M.V.S. Sarma Garu,regarding need to discuss about to withdrawal of hike in power tariffs, surcharges on fuel, is disallowed.

VI. Sri Naradasu Laxman Rao Garu, the sixth and the last adjournment motion notice regarding need to adopt a resolution in the Legislative Council for formation of separate Telangana State, is also disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, మేము ఇచ్చిన వాయిదా తీర్మానాలను చదవండి.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశ్వాపట్టణం ) ః అధ్యక్షా, పెంచిన విద్యుత్తు ఛార్జీలను ఉపసంహరించుకుంటున్నామని ప్రభుత్వం ప్రకటన చేస్తే తప్ప సభ సజావుగా నడవదు. సభలో చర్చించకుండానే విద్యుత్తు ఛార్జీలను పెంచారంటే సభ అంటే ప్రభుత్వానికి ఎంత వెటకారంగా ఉందో తెలుస్తోంది.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేసి పెంచిన విద్యుత్తు ఛార్జీలపై చర్చను అనుమతించాలి.

మిస్టర్ ఛైర్మన్ ః వీరభద్రరావు గారూ.. గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే సందర్భంలో కాని, బడ్జెట్‌పై మాట్లాడినప్పుడు కాని విద్యుత్తు తదితర సమస్యలపై సభ్యులు తమ, తమ అభిప్రాయాలను, నిరసనలను తెలియజేయవచ్చు. ఇప్పుడు ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేసి విద్యుత్తు ఛార్జీలపై చర్చించవలసిన అవసరం లేదు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (అసెంబ్లీ ) ః అధ్యక్షా, సభ జరుగుతున్న సందర్భంలోనే చర్చ లేకుండానే విద్యుత్తు ఛార్జీలను పెంచి ఈ సభను ప్రభుత్వం అవమానపరుస్తున్నది. పెంచిన విద్యుత్తు చార్జీలను ఉపసంహరించిన తరువాత చర్చ అంటే మేము కూడా సిద్ధంగా ఉన్నాం. విద్యుత్తు చార్జీలను పెంచకుండా ఉండేవిధంగా అనేక మంది మేధావుల సూచనలున్నాయి. విద్యుత్తు ఛార్జీల పెంపుదల వల్ల

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిని నిర్లక్ష్యం చేయడం అంత మంచిది కాదు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, సభా నాయకుని దీనిపై మాట్లాడమని చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, వాయిదా తీర్మానాన్ని అనుమతించండి. విద్యుత్తు ఛార్జీలు పెంచకుండా ప్రత్యామ్నాయాలను మేము తెలియజేస్తాము. ప్రభుత్వాన్ని చర్చకు అనుమతించమనండి.

("తెలంగాణపై ఒక నిర్ణయం తీసుకోవాలంటూ" టీఆర్ఎస్ సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు నినాదాలు చేయసాగారు)

శ్రీ సి. రామచంద్రయ్య (నామినేటెడ్) ః అధ్యక్షా, ఒక ముఖ్యమైన అంశంపై సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన తరువాత మరల చర్చ అంటే పద్ధతి కాదు. సభ సమావేశాలు ప్రారంభమైన తరువాత సభలో చర్చించకుండానే విద్యుత్తు చార్జీలను పెంచారనే దానిపై what is the impending circumstances in which they are constrained to increase the charges. ప్రాపర్ ఫార్మ్‌లో నోటీసు వస్తే దానిపై చర్చ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చర్చ జరిగిన తరువాత దానిపై ప్రభుత్వం కూడా సమాధానం ఇస్తుంది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, ప్రాపర్ ఫార్మ్‌లో రిప్రజెంట్ చేసినా, వాళ్లు ఆ కాగితాలను చించి అవతల పారవేసి ధరలను పెంచుతున్నారు.

SRI C. RAMACHANDRAIAH: Chairman Sir, the discussion on any issue can be discussed on the Floor of the august House by following certain procedures. Let them come in a proper form.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, సభలో చర్చ జరిగేంతవరకైనా పెంచిన విద్యుత్తు చార్జీలను నిలుపుదల చేయమని ప్రభుత్వానికి చెప్పండి.

శ్రీ సి. రామచంద్రయ్య ః సర్, వాయిదా తీర్మానాన్ని ఒకసారి తిరస్కరించిన తరువాత ఆ అంశాన్ని గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే సందర్భంలో కాని, బడ్జెట్ ప్రసంగంలో కాని ప్రస్తావించడానికి అవకాశం ఉంది. ఇవే కాకుండా ఈ అంశంపై చర్చించడానికి ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించాలని కూడా బీఏసీలో నిర్ణయించడం జరిగింది కాబట్టి చర్చించడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. చర్చ సమయంలో వాళ్ల సలహాలను చెప్పమనండి.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, ఎందుకు చార్జీలను పెంచవలసి వచ్చిందో ప్రభుత్వాన్ని చెప్పమనండి

శ్రీ సి. రామచంద్రయ్య ః నాగేశ్వర్ గారూ.. ఏ పరిస్థితులలో విద్యుత్తు సర్-చార్జీలను పెంచవలసి వచ్చిందో చర్చ సమయంలో ప్రభుత్వం కూలంకషంగా సమాధానం చెబుతుంది.

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః వీరభద్రరావు గారూ.. రూల్ 70 క్రింద వస్తే రేపు పోస్టు చేయడం జరుగుతుంది. అప్పుడు నోటీసు కూడా ఇచ్చినట్లు ఉంటుంది. ప్రభుత్వం కూడా సమాధానం చెబుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానిక సంస్థలు)ః అధ్యక్షా, మేము ఇచ్చిన వాయిదా తీర్మానం గురించి సభలో మెన్షన్ చేయకముందే మంత్రిగారు మాట్లాడుతున్నారు. వాయిదా తీర్మానంపై మెన్షన్ చేయడానికి మాకు అవకాశం ఇచ్చిన తరువాత మంత్రి గారిని జవాబు ఇవ్వమనండి. సభ జరుగుతుంది కాబట్టి పెంచిన విద్యుత్తు చార్జీలపై కొంత నిర్దిష్ట పరిహారం దొరుకుతుందనే అశతో రాష్ట్రంలోని ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు. ఈ అంశం గురించి నిన్న జరిగిన బీఏసీలో ముఖ్యమంత్రి గారితో ప్రస్తావించినప్పుడు కూడా చర్చకు అనుమతిస్తామని తమరు ఒప్పుకున్నారు. సభ జరుగుతున్న సమయంలోనే అదనంగా రూ.750కోట్లు ప్రజల నుండి రాబట్టడానికి ఏప్రిల్ 1వ తేదీ నుండి ఛార్జీలను పెంచుతున్నట్లు ఈరోజు పేపర్లో వార్త వచ్చింది. ఇప్పటికే దాదాపు రూ.33,000కోట్లు విద్యుత్తు ఛార్జీల పెంపుదల రూపంలోనూ, సర్-చార్జ్ల రూపంలోనూ ప్రజలపై ఈ ప్రభుత్వం భారం మోపింది. ఇప్పుడు అదనంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి రూ.750కోట్లు వసూలు చేయాలని నిర్ణయించడం జరిగింది. సభ జరుగుతున్న సమయంలో విధాన నిర్ణయాలను సభలో ప్రకటించకుండా బయట ప్రకటించడం జరిగింది కాబట్టి ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదా వేసి దీనిపై ఒక ప్రకటన చేయడానికి ప్రభుత్వాన్ని ముందుకు రమ్మనమని చెప్పండి. ప్రతిపాదించినటువంటి సర్-చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రజలపై మోపిన అదనపు భారం మొత్తం రూ.33,000కోట్లను బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ( గుంటూరు వెస్ట్ ) ః అధ్యక్షా, ఇప్పుడు ఏ విషయంపై చర్చ జరుగుతుందో నాకైతే అర్థం కావడం లేదు. సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తమరు చర్చకు అనుమతించలేదు. బీఏసీలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సభా కార్యక్రమాలు జరగాలి. గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే సందర్భంలో ఈ విషయాలన్నింటిపై సభ్యులు మాట్లాడడానికి అవకాశం

ఉన్నా అప్పుడు మాట్లాడకుండా ఇప్పుడు సభను వాయిదా వేయిద్దామనే ప్రధాన ఉద్దేశ్యంతో సభకు అంతరాయం కలుగజేస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఇప్పుడు క్వశ్చన్ అవర్ జరిగేటట్లు చూడండి. విద్యుత్తు చార్జీలపై చర్చించడానికి బీఏసీలో ప్రత్యేకంగా సమయాన్ని కూడా కేటాయించడం జరిగింది. వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన తరువాత, క్వశ్చన్ అవర్‌ను ప్రక్కన పెట్టి చర్చ జరపడమనేది ఎంతవరకు మంచి పద్ధతి? ప్రాపర్ ఫార్మ్‌లో వస్తే ప్రభుత్వం దానికి సమాధానం చెబుతుంది. ఎటువంటి నోటీసు లేకుండా ఇప్పుడే చర్చించాలంటూ పట్టుపట్టడమనేది మంచి పద్ధతి కాదని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, సభ జరుగుతున్న సందర్భంలోనే ఎటువంటి చర్చ లేకుండా అదనపు చార్జీలను వడ్డిస్తున్నారు. ప్రాఫర్ ఫార్మ్‌లో వస్తే చర్చించి ధరలను తగ్గిస్తామని చెప్పమనండి. అప్పుడు ప్రాఫర్ ఫార్మ్‌లో వస్తాము.

శ్రీ సి. రామచంద్రయ్య ః సర్, సభను వాయిదావేయడం వల్ల వచ్చే లాభం ఏమిటో చెప్పమనండి. There is a scope for lot of discussion.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః విద్యుత్తు ఛార్జీలను ఎందుకు పెంచారు? పెంచిన ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి.

శ్రీ సి. రామచంద్రయ్య ః ( ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) చర్చ జరగకుండా ప్రభుత్వం ఏ విధంగా సమాధానం చెప్పగలుగుతుంది? ఏ పరిస్థితులలో పెంచవలసి వచ్చిందో చర్చ సమయంలో ప్రభుత్వం చెబుతుంది. క్వశ్చన్ అవర్‌ను ఎందుకు జారవిడుచుకుంటారు? Mr. Dadi Veerabhadra Rao Garu, during the Question Hour you are getting an opportunity to question the ruling party and make the Government more accountable. దయచేసి క్వశ్చన్ అవర్‌ను సజావుగా జరగనివ్వండి. తరువాత ఈ అంశాన్ని బడ్జెట్ డిస్కషన్‌లో ప్రస్తావించండి.

(పెంచిన విద్యుత్తు చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. CHAIRMAN : Now, the House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 10-15 a.m.)

11.10am

**(AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 11.18 A.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

MR. CHAIRMAN: All the questions are postponed.

## 2. ANNOUNCEMENTS

I am to acquaint the House that on 13th March, 2013, the Governor was pleased to address the Members of both the Houses of Legislature and a true copy of the address has been laid on the Table of the House.

I am to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature upto 2.00 P.M. on 15th March, 2013.

Item No.II - All the papers are deemed to have been laid on the Table:

## PAPERS LAID ON THE TABLE

1. A copy of the Jawaharlal Nehru Technological Universities (Amendment) Ordinance, 2013 (A.P. Ordinance No.1 of 2013), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Education (Amendment) Ordinance, 2013 (A.P. ordinance No.2 of 2013), as required clause 2(a) of Article 213 of the Constitution of India.

3. A copy of the 38th Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2010-2011, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

4. A copy of the 29th Annual Report of the Andhra Pradesh Handicrafts Development Corporation Limited for the year 2009-2010, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

5. A copy of the Annual Accounts of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2010-2011, as required under Section 33(4) of Road Transport Corporation Act, 1950.

6. A copy of the 51st Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2010-2011, as required under Section 35(2) of Road Transport Corporation Act, 1950.

7. A copy of the 35th Annual Report of the Andhra Pradesh Meat Development Corporation Limited for the year 2011-2012, as required under Section 619-A of the Companies Act, 1956.

Item No.III - All the papers are deemed to have been placed on the Table and

A copy of the report of the decisions of the Business Advisory Committee taken at its meeting held on 13th March, 2013.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Friday, the 15th day of March, 2013.

(The House then adjourned at 11.35 a.m. to meet again at 10.00 a.m. on Friday, the 15th day of March, 2013).

ఉ. 11.20

MR. CHAIRMAN: Now, Sri M.S. Prabhakar Rao will move the motion on address by the Governor.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, గవర్నర్ ప్రసంగంపై సభలో మాట్లాడడానికి నాకీ అవకాశం యిచ్చినందుకు తమరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మన రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితులున్నప్పటికీ, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిగారు నీతిగా, నిజాయితీగా మంచి సమర్థవంతమైన పాలనను అందిస్తున్నారని మనకందరికీ బాగా తెలుసు. గత ఐదు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన తరువాత మన రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

(సభలో తీవ్ర అంతరాయం)

(సర్వశ్రీ దాడి వీరభద్రరావు, ఎం.వి.ఎస్. శర్మ, కచ్చా జార్జ్ విక్టర్, ఎం. గేయానంద్, కె. నాగేశ్వర్, నారదాసు లక్ష్మణరావు, కపిలవాయి దిలీప్ కుమార్, కె.ఎస్. లక్ష్మణ రావు, విటపు బాలసుబ్రహ్మణ్యం, యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్, చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్, పోట్ల నాగేశ్వర్ రావు, బోడకుంటి వెంకటేశ్వర్లు, పి.జె. చంద్రశేఖర రావు, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ తదితర సభ్యులు వెల్‌లోకి వచ్చి పెంచిన విద్యుత్ సర్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని, రైతులకు తొమ్మిది గంటలపాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని నినాదాలు చేయసాగారు.)

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని ) : అధ్యక్షా, ఇది పెద్దల సభ. మనకు రాజ్యాంగపరమైన బాధ్యత ఉంది. వారి వాయిదా తీర్మానం తీసుకోవాలనుకున్నా గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం తరువాత కూడా తీసుకోవచ్చు. కేవలం రాజకీయ ఉద్దేశ్యంతోనే వారు ఈ విధంగా చేస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఈ పెద్దల సభలోని సభ్యులంతా విజ్ఞులు. మీకు చెప్పే అవసరం లేదు. మీ వాయిదా తీర్మానాన్ని నేను తిరస్కరించిన తరువాత కూడా మీకు అవకాశం యివ్వడం జరిగింది. I pressurized the government to come with a statement. They said that tomorrow we are ready to make a statement on this. ప్రతిపక్షసభ్యులందరికీ నేను చెప్పేది ఏమిటంటే, ప్రశ్నోత్తరాల సమయం పూర్తయిన తరువాత ఈ సబ్జెక్టుపై మనం మాట్లాడవచ్చు. ప్రత్యేకించి రేపు ప్రకటన ఇవ్వడానికి ప్రభుత్వం ఒప్పుకోవడం కూడా జరిగింది కాబట్టి సభ సజావుగా జరగడానికి సహకరించండి. మీరు అర్థం చేసుకోండి.

డా. కె.నాగేశ్వర్ : అధ్యక్షా, సభ జరుగుతుండగానే చార్జీలను పెంచారు.

మిస్టర్ ఛైర్మన్ : ఆ చార్జీలను పెంచడం ప్రభుత్వం నుంచి వచ్చిందా లేదా అధికారులనుంచి వచ్చిందా అనేది వారి నుంచి సమాధానం కూడా వస్తుంది. మనం వినాలి కదా!

డా. కె.నాగేశ్వర్ : అధ్యక్షా, సభలో ఈ చర్చ అయ్యేవరకైనా ప్రభుత్వాన్ని 48 గంటలపాటు తమ నిర్ణయాన్ని ఆపమని చెప్పండి.

(సర్వశ్రీ దాడి వీరభద్రరావు, ఎం.వి.ఎస్. శర్మ, కచ్చా జార్జ్ విక్టర్, ఎం. గేయానంద్, కె. నాగేశ్వర్, నారదాసు లక్ష్మణరావు, కపిలవాయి దిలీప్ కుమార్, కె.ఎస్. లక్ష్మణ రావు, విటపు బాలసుబ్రహ్మణ్యం, యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్, చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్, పోట్ల నాగేశ్వర్ రావు, బోడకుంటి వెంకటేశ్వర్లు, పి.జె. చంద్రశేఖర రావు, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ తదితర సభ్యులు వెల్‌లోనే నిలబడి "పెంచిన అదనపు విద్యుత్ ర్జీలను వెంటనే తగ్గించాలని" నినాదాలు చేయసాగారు.)

11.30AM

( వెల్‌లో నుంచి గౌరవ ప్రతిపక్ష సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావు, శాసన మండలి సభ్యులు సర్వశ్రీ ఎం.వి.ఎస్. శర్మ, కచ్చా జార్జ్ విక్టర్, ఎం. గేయానంద్, డా. కె. నాగేశ్వర్, నారదాసు లక్ష్మణరావు, కపిలవాయి దిలీప్ కుమార్, కె.ఎస్. లక్ష్మణ రావు, విటపు బాలసుబ్రహ్మణ్యం, యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్, చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్, పోట్ల నాగేశ్వర్ రావు, బోడకుంటి వెంకటేశ్వర్లు, పి.జె. చంద్రశేఖర రావు, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ తదితర సభ్యులు............ "పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి", "పెంచిన చార్జీలను ఉపసంహరించాలి" అంటూ నినాదాలు కొనసాగించ సాగారు. )

ఛైర్మన్ ః మీ సీట్లలోకి మీరు వెళ్లండి, గౌరవ మంత్రి గారు మాట్లాడుతారు, I will ask the Government to give their opinion. Hon'ble Minister is ready to say something in the matter.

శ్రీ దాడి వీరభద్ర రావు ః ఉపసంహరించుకుంటున్నట్లుగా చెప్పమనండి.

ఛైర్మన్ ః మీరు, సీట్లలోకి వెళ్లండి, ఇక్కడుంటే ఎలా చెబుతారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు ః గౌరవ ప్రతిపక్ష నాయకులకు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గౌరవ శాసన మండలి సభ్యులందరికి తెలుసు, రిఫామ్స్ తీసుకురావాలనే ఆలోచనతో రెగ్యులేటరీ కమీషన్‌ను తీసుకువచ్చి ఈరోజు, ఈ పరిస్థితికి తావు తీసుకు వచ్చింది ఎవరు? ఆరోజు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గారు తీసుకువచ్చారు.

( వెల్‌లో ఉన్న గౌరవ ప్రతిపక్ష సభ్యులు మరియు కొందరు శాసన మండలి సభ్యులు "పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి", " పెంచిన ఛార్జీలను వెంటనే ఉపసంహరించాలి" అంటూ వెల్‌లో నుంచి నినాదాలు కొనసాగించ సాగారు. “role back power tarrif .“)

శ్రీ డి. శ్రీధర్ బాబు ః సిస్టమ్ నుండి డీవియేట్ కారాదు. ఒక పత్రికల్లో వచ్చిన వార్తను చూసి ప్రభుత్వాన్ని జవాబు చెప్పమనడం ఎంత వరకు సమంజసం. రేపు స్టేట్‌మెంట్ ఇస్తామని ఫ్లోర్ లీడర్ గారు చెప్పారు. రోల్ బ్యాక్ అని అడుగుతున్నారు. అసలు పెంచినట్టుగా కూడా ఎక్కడ లేదు, రోల్ బ్యాక్ అని అడగడం సమంజసమా? ఈరోజు గవర్నర్ అడ్రస్‌పైన మాట్లాడవలసిన బాధ్యత వారికి ఉంటుంది. I am requesting them, రేపు ప్రొద్దున స్టేట్‌మెంట్ వచ్చిన తరువాత చర్చించమనండి. ఈరోజు ఒక పేపర్‌లో వచ్చిన వార్తపై కావాలని, ఒక రాజకీయ ఉద్దేశంతో చేస్తున్న కార్యక్రమం ఇది. ప్రభుత్వ పరంగా రేపు వాటన్నింటికి సమాధానం చెప్పడం జరుగుతుంది.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులందరూ "we want role back, we want role back" అని ని నాదాలు చేయ సాగారు.)

MR. CHAIRMAN: If you are not clearing the well, then I have to adjourn the House. Kindly go back to your seats. లేకపోతే సభా వాయిదా వేయబడుతుంది.

(వెల్‌లో ఉన్న గౌరవ ప్రతిపక్ష సభ్యులందరూ మరల "we want role back, we want role back" అని నినదించ సాగారు.)

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Friday, the 15th day of March, 2013.

(The House then adjourned at 11.35 a.m. to meet again at 10.00 a.m. on Friday, the 15th day of March, 2013).